క్లుప్తంగా

పోచంపల్లి అర్బన్‌బ్యాంక్‌కు జాతీయ అవార్డులు



అవార్డు అందుకుంటున్న అర్బన్‌బ్యాంక్ చైర్మన్ తడక రమేశ్, సీఈఓ సీత శ్రీనివాస్

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు రెండు జాతీయ అవార్డులు వచ్చాయి. ఈ నెల 23న ముంబాయిలో బీ టూ బీ ఇన్ ఫో మీడియా ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమంలో బెస్ట్ కో ఆపరేటివ్ బ్యాంకు ఇన్ ఇండియా, బెస్ట్ యూత్ లీడర్ ఆఫ్ ది ఇయర్ రెండు అవార్డులను బీ టూ బీ ఇన్ఫో మీడియా టెలీ కమ్యూనికేషన్ జాయింట్ సెక్రటరీ సుమిత్‌జోషి చేతుల మీదుగా బ్యాంకు చైర్మన్ తడక రమేశ్, సీఈఓ సీత శ్రీనివాస్ అందుకున్నారు. జాతీయ అవార్డు రావడం పట్ల బ్యాంకు పాలకవర్గం హర్షం వ్యక్తం చేశారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : వాటర్‌ప్లాంట్‌ను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో దివీస్ పరిశ్రమ సహకారంతో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాక మల్లేశ్, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూధన్‌రెడ్డి, తోట శ్రీనివాస్, పడాల సతీష్‌చారి, కొడిసెల భూషన్‌గౌడ్, పెరుమాండ్ల దానయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

చౌటుప్పల్ : ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని తహసీల్దార్ మీరాబాయి అన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఆమె పరిశీలించారు. ఆమె వెంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, ఏఓ ముత్యాల నాగరాజు, ఏఈఓ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో వచ్చే నెల 6నుంచి నిర్వహించనున్న నవ గ్రహ విగ్రహాల ప్రతిష్టాపనకు సంబంధించిన కరపత్రాన్ని సోమవారం ఎమ్మెల్యే మందుల సామేల్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ.సమీర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందజేస్తున్న స్నేహితులు

గుండాల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన పెగ్గాపురం శేఖర్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి భార్య సకినాల సీత స్నేహితులు సోమవారం రూ.50 వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బాలెంల అరవింద్, దాసరి అనిల్, మేకల పవన్, సుంకరి శివకుమార్, డప్పు గోపి, లింగాల ప్రశాంత్, నరేష్, సాయికుమార్, ఉపేందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బండకొత్తపల్లి గ్రామానికి చెందిన శివరాత్రి సోమయ్య ఇటీవల మృతి చెందాడు. యూత్ కాంగ్రెస్ నాయకుడు గద్వాల ఉపేందర్ సోమవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.

వలిగొండ : ఇటీవల మృతి చెందిన మండలంలోని వెల్వర్తి గ్రామానికి చెందిన కూచిమళ్ల లక్ష్మమ్మ కుటుంబానికి, పహిల్వాన్‌పురం గ్రామానికి చెందిన మద్ది అరుణమ్మ కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ప్రకటించిన ఆర్థికసాయాన్ని సోమవారం బీఆర్‌ఎస్ నాయకుడు నర్సింహ రెడ్డి అందజేశారు.

ఎల్‌ఓసీ ..

తుర్కపల్లి : మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన సనగల్ల వెంకటేశంకు మంజూరైన రూ. 2.50 లక్షల ఎల్‌ఓసీని సోమవారం కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్ బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో సుంకరి శెట్టయ్య, పలుగుల శ్రీనువాస్, ఒగ్గు కృష్ణ, గడ్డమీద నిఖిల్, శివ,ఇంద్రపాల కృష్ణ, పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

రాజాపేట : మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను సోమవారం డీపీఓ, మండల ప్రత్యేకాధికారి శాంతి నిర్మల పరిశీలించారు. కాల్వపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న అంతర్గత మురికి కాల్వల నిర్మాణ పనులను పరిశీలించారు. ఆమె వెంట ఎంపీడీఓ నాగవేణి, కార్యదర్శులు పాల్గొన్నారు.

అందుబాటులో విత్తనాలు

వలిగొండ : మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో జనుము, జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఏఓ అంజనీదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముమ్మరంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

- పైలట్ ప్రాజెక్టు కింద ఉత్తటూరు ఎంపిక
- గ్రామానికి 87 ఇళ్లు మంజూరు
- 62 ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోసిన అధికారులు
- బేస్‌మెంట్ దశలో 32, స్లాబ్ దశలో మూడు ఇళ్లు

రామన్నపేట : పేదవారి సొంత ఇంటి కల నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు మండలంలోని ఉత్తటూరు గ్రామంలో ముమ్మరంగా కొనసాగుతున్నాయి. మొదటి విడత పైలట్ ప్రాజెక్టు కింద ఎంపికైన ఉత్తటూరు గ్రామానికి 87 ఇళ్లు మంజూరయ్యాయి. 400 నుంచి 600 చదరపు అడుగులలోపు



స్లాబ్ దశలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లు

ఇంటిని నిర్మించాలనే నిబంధన మేరకు అధికారులు 62 ఇళ్ల నిర్మాణానికి ముగ్గు పోశారు. ఇందులో 32 ఇళ్లు బేస్‌మెంట్ వరకు, మూడు ఇళ్లు పైకప్పు వరకు పూర్తయ్యాయి. బేస్‌మెంట్ వరకు నిర్మాణం చేసిన 22మంది లబ్ధిదారులకు లక్ష రూపాయల చొప్పున, పైకప్పు వరకు గోడలు కట్టిన లబ్ధిదారులకు రూ.2లక్షల చొప్పున ప్రభుత్వం బిల్లులు చెల్లించింది. నిర్మాణ పనులను గృహనిర్మాణ, పంచాయతీరాజ్‌శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

రెండో విడతలో 602 ఇళ్లు మంజూరు

ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రెండో దశలో మండలానికి 602 ఇళ్లు మంజూరయ్యాయి. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కోసం 13,915 దరఖాస్తులు రాగా వాటిని మూడు భాగాలుగా విభజించారు. ఇంటి స్థలం ఉండి ఇల్లు లేనివారు 4675మంది, ఇల్లు, ఇంటిస్థలం లేనివారు 1390 మంది, ఇల్లు ఉన్నవారు 7850మందిగా గుర్తించారు. గెజిటెట్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేశారు.

సంతోషంగా ఉంది



ఇందిరమ్మ పథకం కింద ఇల్లు మంజూరైంది. అధికారులు సూచించినట్లు ముగ్గుపోసి ఇంటి నిర్మాణం మొదలు పెట్టాం. స్లాబ్ వరకు గోడలు కట్టాం. స్లాబ్‌బి ల్లు రూ. 1లక్ష, గోడల బిల్లు రూ .1లక్ష చొప్పున మొత్తం రూ .2లక్షల వరకు బిల్లు వచ్చింది. సొంత ఇంటి కల సాకారం అవుతుండడం, వెంటవెంటనే బిల్లు రావడం సంతోషంగా ఉంది. – ఆదిమల్ల సుజాత, ఉత్తటూరు

సొంతింటి కల నెరవేరుతుంది



ఇందిరమ్మ ఇంటి నిర్మాణం మొదలు పెట్టాం. బేస్‌మెంట్ వరకు నిర్మాణం పూర్తయింది. అధికారులు పరిశీలించి బేస్‌మెంట్ బిల్లు మంజూరు చేశారు. ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని అనుకుంటున్నాం. సొంతింటి కల నెరవేరుతుండడంతో సంతోషంగా ఉంది. – మేడి రాధిక లబ్ధిదారురాలు, ఉత్తటూరు

బిల్లులు త్వరగా వస్తున్నాయి



పైలెట్‌విలేజ్‌గా ఎంపిక చేసిన ఉత్తటూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ముమ్మరంగా సాగుతున్నాయి. నిబంధనల మేరకు ఇల్లు నిర్మించుకుంటే వెంటవెంటనే బిల్లులు చెల్లిస్తున్నాం. – బి.యాకుబ్‌నాయక్, ఎంపీడీఓ, రామన్నపేట

సాగునీటి కాల్వలను పూర్తి చేస్తాం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మూసీ ఆధారిత సాగునీటి కాల్వలను పూర్తి చేసి భువనగిరి, నకిరేకల్, మునుగోడు, తుంగతుర్తి నియోజకవర్గాల్లోని 70వేల ఎకరాలకు సాగు నీరందిస్తామని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పెద్దగూడెం నుంచి జగత్‌పల్లి వరకు గల పిలాయిపల్లి కాలువను ఆయన పరిశీలించారు. అనంతరం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బునాదిగాని, పిలాయిపల్లి, ధర్మారెడ్డిపల్లి కాలువలకు సీఎం రేవంత్‌రెడ్డి రూ.500 కోట్లు కేటాయించారని తెలిపారు. ప్రస్తుతం మండల పరిధిలో కాలువ మరమ్మతులు ప్రారంభమయ్యాయని తెలిపారు. జూన్ నెలాఖరు వరకు పనులను పూర్తి చేసి సాగునీరందిస్తామని తెలిపారు. రైతుల అనుమతితో అక్టోబర్‌లో క్రాప్ హాలిడే ఇచ్చి 66 కిలోమీటర్ల కాలువ మరమ్మతు పనులను పూర్తి చేస్తామని తెలిపారు. మూసీలోకి మురికినీరు రాకుండా 25 ఎస్టీపీ వాటర్‌ట్రీట్‌మెంట్ ప్లాంట్లు పెడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీఓ శేఖర్‌రెడ్డి, తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డి,



జగత్‌పల్లి సమీపంలో పిలాయిపల్లి కాలువను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

ఇరిగేషన్ ఈఈ మనోహర్, డీఈ కృష్ణారెడ్డి, ఏఈ వెంకట్రావ్, ట్రాన్స్‌కో ఏడీఈ పద్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేశ్‌యాదవ్, జిల్లా నాయకులు తడక వెంకటేశం, సామ మధుసూదన్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, సామ మోహన్‌రెడ్డి, కొట్టం కరుణాకర్‌రెడ్డి, తోట శ్రీనివాస్, నర్సిరెడ్డి, అంజయ్య, పక్కీరు మల్లారెడ్డి, పడాల సతీష్‌చారి, బండారు ప్రకాశ్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, అంబరీష్‌రెడ్డి, బందెల ఆనంద్, బోదాసు ఈదయ్య , నోముల మమత, కందాడి యాదిరెడ్డి, ఉపునూతుల వెంకటేశం, సుర్వి వెంకటేశ్, మద్ది అంజిరెడ్డి పాల్గొన్నారు.

చెరువుకు హద్దులు ఏర్పాటు చేయాలని వినతి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పెద్ద చెరువు హద్దులను గుర్తించి కంచె ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ పట్టణ మాజీ అధ్యక్షుడు పోచం సోమయ్య సోమవారం కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డిలకు వినతి పత్రం అందజేశారు. ఆయన వెంట ఎస్.డి.జలాల్, పలువురు రైతులు ఉన్నారు.

తరగతి గదిలోనే సమాజ నిర్మాణం : ఎమ్మెల్యే



కంప్యూటర్ ల్యాబ్ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు : తరగతి గదిలోనే సమాజ నిర్మాణం ప్రారంభమవుతుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మండలంలోని పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలలో పీఎం ఎస్‌హెచ్‌ఆర్‌ఐ పథకం నుంచి మంజూరైన రూ.14.50 లక్షలతో నిర్మించనున్న కంప్యూటర్ ల్యాబ్ భవనానికి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో నాణ్యమైన విద్యను అందించి ఉపాధ్యాయులు చక్కని సమాజాన్ని తయారు చేయాలని సూచించారు. కలెక్టర్‌కు ఫోన్ చేసి పాలడుగు ప్రాథమికోన్నత పాఠశాలను 8వ తరగతి నుంచి పదవ తరగతి వర అప్‌గ్రేడ్ చేయాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, ఎంపీడీఓ డి.బాలాజి, గ్రామ ప్రత్యేకాధికారి ఎం.ఉపేందర్, పాఠశాల కమిటీ చైర్మన్ అరుణ, ప్రధానోపాధ్యాయులు వై.కమలాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మర్రిపల్లి యాదయ్య, మాజీ ఎంపీటీసీ సభ్యులు లక్ష్మణాచారి, అంతటి నర్సయ్య, పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.సమీర్, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, రిటైర్డ్ ఎంఈఓ బి.యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ కూలీలకు 200 పనిదినాలు కల్పించాలి

భువనగిరి : ఉపాధి హామీ కూలీలకు 200 పనిదినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పల్లెర్ల అంజయ్య అన్నారు. సోమవారం మండలంలోని నందనం, అనాజీపురం గ్రామాల పరిధిలో ఉపాధిహామీ పని ప్రదేశాలను సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ నెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు కొండపురం యాదగిరి, ఏదునూరి మల్లేశం, సిద్దిరాజు, పద్మ, భారతమ్మ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : ఉపాధి హామీ కూలీలకు 200 పనిదినాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కలెక్టరేట్ కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి కొండమడుగు నర్సింహ అన్నారు. సోమవారం మండలంలోని కనుముకుల గ్రామ పరిధిలో జరుగుతున్న ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట రాంచంద్రారెడ్డి, సీఐటీయూ మండల కన్వీనర్ మంచాల మధు, వ్యవసాయకార్మిక సంఘం మండల ఉపాధ్యక్షుడు నెల్లికంటి జంగయ్య, ఎఫ్‌ఏ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



భువనగిరి : ఉపాధిహామీ కూలీలతో మాట్లాడుతున్న అంజయ్య

మోత్కూరు : ఉపాధిహామీ కార్మికుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 30న కలెక్టరేట్ ఎదుట నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలోని పాటిమట్ల గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాలను సందర్శించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కార్మికులు పోషమ్మ, అంజమ్మ, మల్లమ్మ, శ్రీదేవి, లింగమ్మ, ఈశ్వరమ్మ, మల్లయ్య, శోభ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం కష్టపడిన వారందరికీ పదవులు

- డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి

చౌటుప్పల్ : పార్టీ కోసం కష్టపడిన వారికే పదవులు లభిస్తాయని డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి అన్నారు. మండల, మున్సిపల్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీలకు నూతన అధ్యక్షుల పదవులకు ఆశిస్తున్న పార్టీ నాయకుల నుంచి సోమవారం మున్సిపాలిటీ పరిధిలో లక్కారం గ్రామంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పీసీసీ పరిశీలకులు దమయంతి, పులి అనిల్‌తో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్, మండల, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహ్మా, నాయకులు నల్ల నరేందర్‌రెడ్డి, బోయ రామచంద్రం, వీరమళ్ల వెంకటేశం, మొగుదాల రమేష్, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌కె.జానిబాబు, ఆవుల ఏసుదాసు, దోనూరు జైపాల్‌రెడ్డి, అవుల గణేష్, మలిగె మల్లేష్, కుక్కల నర్సింహ, కరంటోతు భిక్షపతినాయక్, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

హనుమాండ్ల చెరువు సందర్శన



మట్టి తవ్వకాలను పరిశీలిస్తున్న ఎంఆర్‌ఐ వెంకట్ రెడ్డి

సాక్షి ఎఫెక్ట్..

బొమ్మలరామారం: మండలంలోని మర్యాల గ్రా మంలోని హనుమాండ్ల చెరువులో అక్రమంగా జరుగుతున్న మట్టి తవ్వకాలపై సాక్షి దిన పత్రికలో సోమవారం చెరువులో అక్రమంగా మట్టి తవ్వకాలు శీర్షికన కథనాన్ని ప్రచురించింది. దీనిపై రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు స్పందించారు. సోమవారం తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట్ రెడ్డి హనుమాండ్ల చెరువును సందర్శించారు. మట్టి తవ్వకాలను, మట్టిని తరలించిన ప్రదేశాలను పరిశీలించారు. నివేదికను తహసీల్దార్ శ్రీనివాసరావుకు అందజేశారు. ఆయన వెంట మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు ప్యారారం రాములు, సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ తదితరులు ఉన్నారు.

మద్యం మత్తులో కాల్వలో పడిన వృద్ధుడు

మోత్కూరు: మద్యం మత్తులో ఓ వృద్ధుడు కాల్వలో పడి గాయాలపాలయ్యాడు. ఈ సంఘటన సోమవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో చోటు చేసుకుంది. మండలంలోని పాటిమట్ల గ్రామానికి చెందిన కురుమేటి సోమయ్య పెద్ద చెరువు వద్ద మూత్ర విసర్జనకు వెళ్లాడు. మద్యం మత్తులో ఉన్న ఆయన కాల్వలో జారి పడ్డాడు. గమనించిన యువకులు అతడిని బయటకు తీసుకువచ్చారు. స్థానిక ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స చేయించి భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

ఎరువులు, విత్తనాల దుకాణాలు తనిఖీ



గౌరాయపల్లిలో ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏడీఏ శాంతి నిర్మల, ఏఓ సుధారాణి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని గౌరాయపల్లి గ్రామంలోని ఎరువులు, విత్తనాల దుకాణాన్ని సోమవారం ఏడీఏ శాంతి నిర్మల తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్ రిపోర్టులను, స్టాక్ బోర్డులను, విత్తన నిల్వ పరిశీలన చేశారు. కార్యక్రమంలో ఆమె వెంట ఏఓ సుధారాణి పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

రాజాపేట : ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల విద్యాధికారి చందా రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులకు బడిబాట కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కలకుంట్ల కవిత, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మనోజ్ కుమార్, ప్రధానోపాధ్యాయులు సోమ సత్తిరెడ్డి, ఉపాధ్యాయులు వెంకటేశ్, కర్ణాకర్, ఉదయ్‌కుమార్, శ్రీనివాస్, రామచందర్, అంగన్‌వాడీ టీచర్లు రజిత, సుజాత, మహాలక్ష్మి, జీవనజ్యోతి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

పల్లివాడలో..

రామన్నపేట : మండలంలోని పల్లివాడ గ్రామంలో సోమవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల తల్లితండ్రులతో కలిసి గగ్రామంలో ర్యాలీని నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు రాచకొండ సుధారాణి, ఉపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంగన్‌వాడీ టీచర్లు సంధ్యారాణి, ధనమ్మ, నర్సింహ, పలువురు పాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) : బడిబాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్తులు



రామన్నపేట: పల్లివాడలో..

ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్, కట్టా రమేష్ అన్నారు. సోమవారం మండలంలోని కూరెల్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గ్రామ సభ ఏర్పాటు చేసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న వసతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను, జానయ్య, వెంకన్న, సురేందర్, అండాలు, రామానుజమ్మ, రాజయ్య, ఏఎస్ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

బెల్లి లలితకు ఘన నివాళి



భువనగిరి : నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, క్యామ మల్లేష్



మోత్కూరు : బెల్లి లలిత చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సోమవారం తెలంగాణ ఉద్యమకారిణి బెల్లి లలిత వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అమరవీరుల స్తూపం వద్ద ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ క్యామ మల్లేష్, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, బీఆర్‌ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఏవీ కిరణ్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ మల్లయ్య, ప్రజా సంఘాల నాయకులు బట్టు రాంచంద్రయ్య, కోనపురి కవిత, సూర్యప్రకాష్, చంద్రశేఖర్, తంగళ్లపల్లి రవికుమార్, వీరేష్, చిరంజీవి పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారుల ఆధ్వర్యంలో..

తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద బెల్లి లలిత చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి క్రిష్టాఫర్, ఉద్యమ కళాకారుల వేదిక జాతీయ ప్రధాన కార్యదర్శి డోలక్ యాదగిరి, మహిళా నాయకులు బాకారం లావణ్య, చేర్యాల సుగుణమ్మ, చంద్రకళ,అనురాధ, కొత్త లలిత, గంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో మలి దశ తెలంగాణ ఉద్యమ కారిణి, తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత వర్ధంతిని సోమవారం నిర్వహించారు. ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బెల్లి లలిత అక్క కుమారుడు శ్రీరామ్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు ఎండీ సమీర్, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండీ అయాజ్, కారుపోతుల వెంకన్న గౌడ్, బొడ్డుపల్లి కళ్యాణ్‌చక్రవర్తి, పురుగుల వెంకన్న, మెంట నగేష్, అవిశెట్టి కిరణ్, నిమ్మల శ్రీను, ఎడ్ల శ్రీనివాస్, బాబర్, అవిశెట్టి మధు, ఆలకుంట్ల నరసింహ, వెంకన్న, వెంకట్‌రెడ్డి, ఎం.నరేష్, శివ, తొట్ల సాయి, మనికంఠ తదితరులు పాల్గొన్నారు .

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో..

బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి జిల్లా నాయకులు కలిమెల నర్సయ్య, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నోముల రమేష్, మండల అధ్యక్షుడు శివార్ల శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు నిలిగొండ మత్స్యగిరి, బెల్లి లలిత అక్క కుమారుడు శ్రీరామ్ మురళీకృష్ణ, కొమురయ్య, సాయికుమార్, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం బెల్లి లలిత వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి జిల్లా కన్వీనర్ బట్టు రామచంద్రయ్య, కాశపాక మహేష్, కావలి యాదయ్య, రసాల నరసింహ, శీలం స్వామి, దుబ్బ దానయ్య, సాయిని యాదగిరి, బాలస్వామి, మల్లారెడ్డి, బాలకృష్ణ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు అండగా ఉంటాం

యాదగిరిగుట్ట రూరల్: ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమ కాటేపల్లి యూనిట్‌లో పనిచేసే కార్మికులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని కంపెనీ డైరెక్టర్ ఆఫ్ ఆపరేషన్స్ దుర్గా ప్రసాద్ తెలిపారు. సోమవారం పెద్దకందుకూరు ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పరిశ్రమలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు కంపెనీకి పొల్యూషన్ బోర్డు వారు ఇచ్చిన క్లోజర్ నోటీసులపై సోషల్ మీడియాలో ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యపై జరుగుతున్న ప్రచారాలు అవాస్తవమన్నారు. ఎమ్మెల్యేకు ఎలాంటి సంబంధం లేదన్నారు. కంపెనీ యాజమాన్యంపై ఎమ్మెల్యే ఎలాంటి డిమాండ్‌లు పెట్టలేదన్నారు. కాటేపల్లి యూనిట్‌లో ప్రమాదం జరిగిన నేపథ్యంలో కార్మికులకు భరోసాను కల్పించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అన్ని రకాల పర్మిషన్‌లు కల్పించడానికి ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సహకరిస్తున్నారని తెలిపారు. సమావేశంలో హెచ్‌ఆర్ సీనియర్ మేనేజర్ పాండు, హెచ్‌ఆర్ డిప్యూటీ మేనేజర్ బి. కరుణాకర్ రెడ్డి ఉన్నారు.

మాసాన్‌పల్లి వాసికి డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న యెలిపెద్ది శ్రీధర్‌రెడ్డి

గుండాల : మండలంలోని మాసాన్‌పల్లి గ్రామానికి చెందిన యెలిపెద్ది శ్రీధర్‌రెడ్డికి డాక్టరేట్ లభించింది. ఉస్మానియా యూనివర్సిటీలో భౌతిక శాస్త్రం విభాగంలో ఎఫ్‌ఈ (ఐరన్) స్థానంలో మాంగనీస్ (ఎంఎన్), అల్యూమినియం (ఏఐ) లతో డోపింగ్ చేయబడిన డీవై 0.4ఎస్ఎం, 0.6ఎఫ్‌ఈ 03 ఆర్థోఫెరైట్ వ్యవస్థ యొక్క నిర్మాణాత్మక విద్యుత్, అయస్కాంత ధర్మాల సమగ్ర అధ్యయనం అనే అంశం మీద పరిశోధన చేసినందుకు గాను డాక్టరేట్ లభించినట్లు ఆయన తెలిపారు. శ్రీధర్‌రెడ్డిని పలువురు గ్రామస్తులు అభినందించారు.

ప్రైవేటు పాఠశాలలో పుస్తకాల అమ్మకాలను నియంత్రించాలి

భువనగిరిటౌన్ : ప్రతి ఏటా ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో నిబంధనలకు విరుద్ధం గా జరుగుతున్న పాఠ్యపుస్తకాల అమ్మకాలను నియంత్రించాలని కోరుతూ ఎస్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు నోముల తరుణ్ సోమవారం కలెక్టర్ హనుమంతరావుకు వినతిపత్రం అందజేశారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేటు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శరత్, జానకిరామ్ ఉన్నారు.

వెంచర్‌పై చర్య తీసుకోవాలని..

మున్సిపల్ కేంద్రంలోని స్పైరల్ వెంచర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూపలువురు నాయకులు సోమవారం కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డికి వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు బయ్యని రాజు, పోచం సోమయ్య, జలాల్ తదితరులు పాల్గొన్నారు.

వృథాగా ‘భగీరథ’ నీరు



పైపులైన్ లీకేజీతో రోడ్డుపై పారుతున్న నీరు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని గాంధీనగర్ కాలనీకి వెళ్లే సెయింట్ ఆన్స్ స్కూల్‌కు వెళ్లే దారిలో మెయిన్ రోడ్డుపై సోమవారం మిషన్ భగీరథ పైపులైన్ పగిలింది. దీంతో భగీరథ నీళ్లు వృథాగా పోయాయి. భగీరథ పైపులైన్‌ను తక్కువ లోతులో వేయడం వల్ల రోడ్డుపై అధిక లోడ్ పడినప్పుడు పైపులైన్ పగిలి నీరు లీకవుతుందని పలువురు వాపోతున్నారు. నీళ్లు వృథాగా రోడ్డుపై పారుతుండడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. నూతనంగా వేసిన తారు రోడ్డు సైతం దెబ్బ తింటుందని పలువురు వాపోతున్నారు. అధికారులు స్పందించి మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు చేయాలని పలువురు కోరుతున్నారు.

దరఖాస్తుల పరిశీలన

ఆత్మకూరు(ఎం): భూ భారతి దరఖాస్తులను సోమవారం తహసీల్దార్ తహసీల్దార్ వి. లావణ్య, డీటీ ఎండీ షఫీయోద్దీన్ పరిశీలించారు. వారివెంట ఆర్‌ఐ వెంకటేశ్వర్లు, మండల సర్వేయర్ స్వప్న, సిబ్బంది రవి, సంజయ్, నవనీత, రమేష్ ఉన్నారు.